ప్రజా విశ్వంభర

# వేసవిలో తాగునీటి సరఫరాలో అంతరాయం ఉండొద్దు

**విశ్వంభర, తెలంగాణ బ్యూరో:** వేసవి నేపథ్యంలో వచ్చే రెండు, మూడు నెలలు అత్యంత కీలకమని, ఈ సమయంలో ఎక్కడా తాగునీటి కొరత తలెత్తకుండా మిషన్ భగీరథ అధికారులు అప్రమత్తంగా ఉండాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ జల సరఫరా శాఖ మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ప్రజలు నీటిని వృథా చేయకుండా అవసరానికి తగ్గట్టుగా వినియోగించేలా అవగాహన పెంచాలని సూచించారు. బుధవారం సచివాలయంలో జరిగిన ఉన్నత స్థాయి సమీక్ష సమావేశంలో మిషన్ భగీరథ తాగునీటి సరఫరా, ఉపాధి హామీ పథకం అమలు, ఏజెన్సీ ప్రాంతాల్లో పెసా చట్టం అమలు అంశాలపై మంత్రి సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ సంజయ్ కుమార్, డైరెక్టర్ దివ్య దేవరాజన్, ఈఎన్‌సీ కృపాకర్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలోని రిజర్వాయర్లలో తాగునీటి అవసరాలకు సరిపడా నిల్వలు ఉన్నాయని అధికారులు వివరించారు. కృష్ణా, గోదావరి బేసిన్ల నుంచి నీటి కేటాయింపులు కొనసాగుతున్నందున ప్రస్తుతం ఆందోళనకర పరిస్థితులు లేవని తెలిపారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని సింగూర్, శ్రీశైలం వంటి జలాశయాల్లో తాగునీటి నిల్వలను ప్రత్యేకంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతి రోజు నీటి సరఫరా పరిస్థితిపై నివేదికలు సమర్పించాలని మంత్రి ఆదేశించారు. ఎక్కడైనా సోర్స్ పాయింట్లలో కొరత తలెత్తితే వెంటనే ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని, పైప్‌లైన్ లీకేజీలు, సరఫరా లోపాలను త్వరితగతిన సరిదిద్దాలని సూచించారు. 1916 టోల్‌ఫ్రీ నెంబర్ ద్వారా అందుతున్న ఫిర్యాదులను సమర్థవంతంగా పరిష్కరించాలని, ప్రజల్లో ఈ సేవపై మరింత అవగాహన కల్పించాలని చెప్పారు. నీటి మౌలిక వసతులపై సమగ్ర డేటాను సేకరించి, భవిష్యత్ ప్రణాళికలకు ఉపయోగపడే విధంగా రికార్డులు నిర్వహించాలని ఆదేశించారు. వేసవి ప్రత్యేక చర్యల్లో భాగంగా హ్యాండ్‌పంపులు, మోటార్లు, పైప్‌లైన్ల మరమ్మతులు చేపట్టడం, గ్రామీణ నీటి సరఫరా వ్యవస్థను బలోపేతం చేయడం కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు. ఉపాధి హామీ పథకంపై సమీక్షిస్తూ, అటవి, దూర ప్రాంతాల్లో నెట్‌వర్క్ సమస్యల వల్ల ఫేషియల్ రికగ్నిషన్ హాజరు నమోదు కష్టంగా మారిందని మంత్రి పేర్కొన్నారు. ఈ నిబంధనలను సడలించాల్సిందిగా కేంద్రానికి లేఖ రాయనున్నట్లు తెలిపారు. గత మూడు నెలలుగా వేతనాలు ఆలస్యమవుతున్న నేపథ్యంలో పెండింగ్



చెల్లింపులను తక్షణమే విడుదల చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఉపాధి కల్పనలో దేశంలో రెండో స్థానంలో ఉండటం గర్వకారణమని, రోజుకు మూడు లక్షల మందికి పైగా ఉపాధి కల్పిస్తున్నామని చెప్పారు. పనిదినాలను పెంచేందుకు రోజువారీ సమీక్షలు నిర్వహించాలని అధికారులకు సూచించారు.

**పెసా చట్టం అమలుపై ప్రత్యేక దృష్టి:**

ఏజెన్సీ ప్రాంతాల్లో పెసా చట్టం అమలుపై మంత్రి ప్రత్యేకంగా దృష్టి సారించారు. రాష్ట్రంలో పెసా పరిధిలో ఉన్న 1,289 గ్రామ పంచాయతీలలో చట్టాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయాలని ఆదేశించారు. ఆదివాసీ, గిరిజనుల హక్కులను రక్షించడంలో పెసా చట్టం కీలకమని, ఇసుక, అటవీ వనరుల వినియోగంపై నిర్ణయాధికారం గ్రామ సభలకే ఉండాలని స్పష్టం చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి అవగాహన పెంచాలని, జిల్లా కోఆర్డినేటర్లు, గ్రామ సభ మోబిలైజర్ల నియామకాన్ని త్వరగా పూర్తి చేయాలని సూచించారు. మిషన్ భగీరథ, ఉపాధి హామీ, పెసా అమలు కార్యక్రమాలు సమన్వయంతో ముందుకు సాగాలని, ప్రతి 15 రోజులకు ఒకసారి సమీక్ష సమావేశాలు నిర్వహిస్తామని మంత్రి సీతక్క తెలిపారు.

## 10న ఆదివాసి సాంస్కృతిక ఆత్మీయ సమ్మేళనం

**విశ్వంభర, భద్రాచలం:** భద్రాచలం ఐటీడీఏ ప్రాంగణంలోని గిరిజన భవన్‌లో ఈ నెల 10వ తేదీ శుక్రవారం ఆదివాసి సాంస్కృతిక ఆత్మీయ సమ్మేళనం, కోయ ఇలవేల్పుల చరిత్ర పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు ఆదివాసీ సంఘాల ఐక్యవేదిక ఒక ప్రకటనలో తెలిపింది. ఆదివాసి సంస్కృతి, సంప్రదాయాలు, చరిత్రను పరిరక్షిస్తూ తదుపరి తరాలకు చేరవేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు వివరించారు. గిరిజన సమాజంలో ఐక్యతను పెంపొందించడంతో పాటు వారి సంప్రదాయ విలువలను సమాజానికి పరిచయం చేయడం ఈ సమ్మేళనం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని పేర్కొన్నారు. ఆమెతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, శాసనసభ్యులు, కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా ఉన్నతాధికారులు, ఐటిడిఏ అధికారులు, ఆదివాసీ సంఘాల నాయకులు, గిరిజన పెద్దలు ు పాల్గొననున్నారు.

## మూఢ నమ్మకాలు వద్దు : చిర్ర యాకాంతం గౌడ్



**విశ్వంభర, కేసముద్రం:** కేసముద్రం మండలం కొత్తూరు గ్రామంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ఐదవ రోజు కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగింది. ఈ సందర్భంగా సామాజికవేత్త, విద్యావేత్త చిర్ర యాకాంతం గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. చదువు లేకపోవడం వల్ల వ్యక్తి మూఢత్వానికి లోనవుతాడని, ముఖ్యంగా మధ్య తరగతి కుటుంబాల్లో మంత్రాలు, మూఢనమ్మకాల ప్రభావం ఎక్కువగా కనిపిస్తుందని తెలిపారు. అనుమానం ఒక పెను భూతంలా మారుతుందని, మూఢనమ్మకాలను నమ్మకుండా శాస్త్రాన్ని మాత్రమే నమ్మాలని ఆయన పిలుపునిచ్చారు. మూఢనమ్మకాల వల్ల సమాజం అభివృద్ధికి దూరమవుతుందని, ధైర్యమే మనిషికి గొప్ప ఆస్తి అని గ్రామ సర్పంచ్ సారంపల్లి దేవేంద్ర మోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముందు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డా. జి. రమేష్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామంలోని వీధులను శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకుల నాయకులు ఉదయ్, వైస్ ప్రిన్సిపల్ మైసయ్య, ప్రవీణ్, యాదగిరి, రవి, రాజు, మున్ని, రమాదేవి, మంజుల, సలీం, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పోలీస్ కుటుంబాల సంక్షేమానికి భరోసా



విశ్వంభర, సూర్యాపేట: సూర్యాపేట జిల్లా పోలీస్ లో ఏఎస్ ఐ గా విధులు నిర్వహిస్తున్న సత్యనారాయణ ఇటీవల అకాలంగా మృతి చెందాడు. ఏఎస్ఐ సత్యనారాయణ కుటుంబానికి పోలీసు భద్రత స్కీం కింది నగదు చెక్కు ను ఎస్పీ నరసింహ నరసింహ జిల్లా పోలీస్ కార్యాలయంలో అందజేసినారు. పోలీసు శాఖలో పని చేస్తూ ఆకాలంగా ప్రాణాలు కోల్పోయిన సిబ్బంది కుటుంబాలను పోలీసు శాఖ అన్ని విధాలుగా అదుకుంటుందని, దివంగత సిబ్బంది కుటుంబాలకు పోలీసు భద్రత స్కీమ్ బాసటగా నిలుస్తుంది అన్నారు. సత్యనారాయణ కుటుంభం యొక్క సంక్షేమానికి కృషి చేస్తామని యస్.పి తెలిపినారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు కార్యాలయం అడ్మినిస్ట్రేషన్ అధికారి మంజు భార్గవి, పోలీసు సంఘం అధ్యక్షులు ఎస్ ఐ రామచందర్ గౌడ్, సిబ్బంది ఉన్నారు.


# లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు

## కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**విశ్వంభర, సూర్యాపేట:** జిల్లాలోని అన్ని ప్రైవేట్ ఆసుపత్రులు తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ రెగ్యులేషన్ యాక్ట్ నిబంధనల రిజిస్ట్రేషన్ చేయించు కోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, సూర్యాపేట నందు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఆసుపత్రులు తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ రెగ్యులేషన్ యాక్ట్ నిబంధనల రిజిస్ట్రేషన్ చేయాలని, అర్హతలు వున్నవాటికి సకాలంలో అనుమతులు మంజూరు చేయాలని, గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలు నిర్వహించినచో వాటిని మూసి వేయాలని అన్నారు. ఈ నిబంధనలను ఉల్లంఘించే ఆసుపత్రులపై, వాటి ప్రాంగణాలను సీల్ చేయడంతో సహా కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. నవీకరించబడిన రికార్డులు, వైద్య బృందాలచే క్రమమైన తనిఖీలు మరియు అమలు కోసం పోలీసుల సమన్వయం తో నిర్వహించాలన్నారు. తనిఖీ చేసిన 10 రోజుల్లోగా నిబంధనలను పాటించని ఆసుపత్రులను సీల్ చేయడానికి చర్యలు తీసుకోవాలి అన్నారు. ాజూచీణు చట్టాన్ని సమర్ధవంతంగా అమలు చేయాలని, అన్ని రికార్డులను నవీకరించాలని అన్నీ అబార్షన్ ఆడిట్ చేయాలని, అబార్షన్ జరుగు కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ అన్నారు. తదుపరి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా,,పెండెం వెంకట రమణ మాట్లాడుతూ జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ నుండి 23 ప్రొవిజినల్, 28 పర్మినెంట్ అనుమతులు ఇచ్చామని, 31 ఎస్టాబ్లిష్మెంట్స్ తిరస్కరించమని, అర్హతలేని వైద్యుల స్కానింగ్ సెంటర్ మూసివేశామని తెలిపారు. ఈ కారక్రమశీలో అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి, జిజి హెచ్ సూపరింటెండెంట్ శ్రావణ్ కుమార్, డా,, ప్రవీణ్ కుమార్, డా,, వెంకటేశ్వర్లు, ఐఎంఎ ప్రెసిడెంట్ డా,,ఆనంద్, డి డబ్ల్యు ఓ నర్సింహా రావు, డీఈఓ అశోక్, డిప్యూటీ డిఎంహెచ్వో డా,, చంద్ర శేఖర్, డా,,మాధవ్ కుమార్, ప్రోగ్రాం అధికారులు డా. కోటి రత్నం, డా. ప్రసిద్ద్, డా. నాజియా, డా. శ్రీశైలం, డిప్యూటీ డి ఇ ఎం సంజీవ్ రెడ్డి, ఉపేందర్, కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న విద్యార్థుల నృత్యాలు



విశ్వంభర, హనుమకొండ: హనుమకొండ అంబేద్కర్ భవనంలో కిషన్ పుర లోని సిటీ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థుల ఔరా 2026 ఫెస్ట్ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా డిగ్రీ కళాశాల డైరెక్టర్ చిట్టెటి రాజేందర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, విద్యార్థులకు విద్య ప్రాముఖ్యతను వివరించి, సమాజంలో మహిళల పట్ల జరుగుతున్న అన్యాయాల పట్ల తగు జాగ్రత్తలను విద్యార్థినిలకు సూచించారు. విద్యార్థులలో దాగివున్న ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో దోహదపడుతాయన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు ప్రదర్శించిన నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ గాయని శిరీష హాజరై పాటలు పాడి ,విద్యార్థులతో కలిసి స్టెప్పులు వేసి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అమరజ్యోతి,ఇంచార్జి నరేష్అధ్యాపకులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన ఉపాధ్యక్షుడు



విశ్వంభర, ఆత్మకూరు : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలానికి చెందిన తుమ్మల మురళీధర్ రెడ్డిని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా తుమ్మల మురళీధర్ రెడ్డి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్ రావని, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లుని, మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ ని , రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు బసవ లక్ష్మీ నరసయ్యని బుధవారం రోజు మర్యాద పూర్వకంగా కలిసి వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# రోగనిర్ధారణ పద్ధతుల అమలుపై పర్యవేక్షణ

**విశ్వంభర, మహబూబాబాద్:** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సలహా కమిటీ సమావేశం బుధవారం కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయ లో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ , జిల్లాలో గర్భధారణ పూర్వ , ప్రసవ పూర్వ రోగనిర్ధారణ పద్ధతుల (లింగ ఎంపిక నిషేధం) చట్టం, 1994 , మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ , ఎంపీపీ చట్టం అమలు పరిస్థితి, సంబంధిత వైద్య సంస్థల పర్యవేక్షణ, చట్టబద్ధ నిబంధనల అమలు, రికార్డు నిర్వహణ, తనిఖీలు, అవగాహన కార్యక్రమాలు తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. సమావేశంలో ముఖ్యంగా ఆడ శిశు సంరక్షణ, లింగ నిర్ధారణ నిషేధం, గర్భస్థ శిశువు లింగ వివక్ష నివారణ, సురక్షిత గర్భస్రావ సేవలు, మహిళల ఆరోగ్య హక్కుల పరిరక్షణ, చట్టవ్యతిరేక వైద్యచర్యల నియంత్రణ పై ప్రత్యేక దృష్టి సారించారు. స్కానింగ్ కేంద్రాలలో తప్పనిసరి డిస్‌ప్లే బోర్డులు, రిజిస్ట్రేషన్ ధృవపత్రాల ప్రదర్శన, సంబంధిత పరికరాల చట్టబద్ధ వినియోగం, అనుమతి లేకుండా సేవలు అందించరాదు, చట్టవ్యతిరేక లింగ నిర్ధారణ ప్రకటనలు , సేవలు పూర్తిగా నిషేధం అనే అంశాలపై సమీక్ష నిర్వహించారు. గర్భస్రావ సేవలు అనుమతి పొందిన సంస్థలలోనే, అర్హత కలిగిన వైద్యులచే, చట్టబద్ధ ప్రమాణాల ప్రకారం మాత్రమే నిర్వహించాలని సమావేశంలో స్పష్టం చేశారు. మహిళల ఆరోగ్య భద్రత, గోప్యత, నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఎటువంటి రాజీ ఉండరాదని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ జగదీశ్వర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి రీజినల్ మెడికల్ ఆఫీసర్ మాట్లాడుతూ, లింగ నిర్ధారణ,



అనధికారిక గర్భస్రావాలు, రికార్డు లోపాలు వంటి అంశాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సంబంధిత శాఖలు, పర్యవేక్షణ బృందాలు, వైద్య అధికారులు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తూ చట్టాల అమలును కచ్చితంగా పర్యవేక్షించాలని అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. బి. రవి రాథోడ్ మాట్లాడుతూ, జిల్లాలో ఆడ శిశు రక్షణ, మహిళల ఆరోగ్య హక్కుల పరిరక్షణ, మరియు చట్టబద్ధ వైద్య సేవల ప్రోత్సాహం కోసం వైద్యశాఖ కట్టుబడి ఉందని తెలిపారు. ఈ సమావేశంలో ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ సారంగం, డాక్టర్ నాగేశ్వర రావు, జఔజ చైర్ పర్సన్ డాక్టర్ నాగవాణి, డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ అరుణాగ్రనకాలజిస్ట్, సబిత, గవర్నమెంట్ ప్లీడర్ నాగేశ్వర్, కే వి రాజు, హెచ్ఈ, మానోహర్, లోక్య, కమలాకర్ డిసిపిఓ, నరేష్,పాల్గొన్నారు.

## ఇస్కాన్ ట్రస్ట్ నిత్య అన్నదానం ప్రారంభం



**విశ్వంభర, హైదరాబాద్ :** పేదల ఆకలి తీర్చడమే ఇస్కాన్ సైబరాబాద్ ట్రస్ట్ ప్రధాన ధ్యేయమని గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి అన్నారు. గోపనపల్లి లోని రంగనాథ స్వామి ఆలయం సమీపంలో ఉన్న ఇస్కాన్ సైబరాబాద్ టెంపుల్ వద్ద ఏర్పాటు చేసిన నిత్య ఉచిత బ్రేక్‌ఫాస్ట్ సేవను ఆయన బుధవారం ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ట్రస్ట్ అనేక ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తూ పేదలకు ఆహారం అందిస్తున్నదని తెలిపారు. గర్భిణీ స్త్రీలు చిన్నపిల్లలకు పౌష్టికాహారం అందిస్తూ సమాజానికి విశేష సేవలు అందిస్తున్నారని కొనియాడారు. ప్రతిరోజు ఉదయం 9.00 గంటల నుండి 10.30 గంటల వరకు నిర్వహించబడే ఈ ఉచిత బ్రేక్‌ఫాస్ట్ సేవ ద్వారా భక్తులు, స్థానిక ప్రజలు మరియు అవసరమైన వారికి పోషకాహారం అందించబడుతుందని తెలిపారు. భవిష్యత్తులో ఈ సేవలను మరింత విస్తరించి ఎక్కువ మందికి చేరవేసేలా చర్యలు తీసుకుంటామని ట్రస్ట్ నిర్వాహకులు వెల్లడించారు. ఈ సేవల ద్వారా అనేకమంది ఆకలి బాధలు తీరుతాయని, అందుకు ట్రస్ట్‌ను గంగాధర్ రెడ్డి అభినందించారు. స్థానిక ప్రజలు ఈ సేవలను వినియోగించుకుని ట్రస్ట్ కార్యకలాపాలకు సహకరించాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఇస్కాన్ ప్రతినిధులు, పాల్గొన్నారు.

# కుటుంబ కౌన్సెలింగ్ వ్యవస్థను మెరుగుపరచాలి

## హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సి.వి. ఆనంద్

**విశ్వంభర, జిహెచ్ఎంసి :** తెలంగాణ జైళ్ళ శిక్షణా సేవల శాఖ ఆధ్వర్యంలో రిట్రీట్--2026 ముగింపు సమావేశం చంచల్‌గూడలోని సికా లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్య దర్శి సి.వి. ఆనంద్ గౌరవ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గౌరవ ముఖ్య అతిథిని జైళ్ళ శిక్షణా సేవల డైరెక్టర్ జనరల్ సౌమ్య మిశ్రా ఆహ్వా నించి, స్వాగతం పలుకుతూ స్వాగత ప్రసంగం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ జైళ్ళ సూపరింటెండెంట్లు జైలు పరిపాలనలో ముఖ్య అంశాలైన భద్రత పునరావాసం, మత్తు వ్యసన నివారణ, ఖైదీల సంక్షేమం వంటి విషయాలపై సంక్షిప్త ప్రదర్శనలు ఇచ్చారు. ఈ ప్రదర్శనలు శాఖ చేపడుతున్న సంస్కరణాత్మక చర్యలను ప్రతిబింబించాయి. సభను ఉద్దేశించి ముఖ్య అతిథి సి.వి. ఆనంద్ తన విశాలమైన పరిపాలనా , పోలీసింగ్ అనుభ వాన్ని పంచుకున్నారు. హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్‌గా పనిచేసిన సమయంలో 175 ఏళ్ల చరిత్రలో మొదటిసారి మహిళా స్టేషన్ హౌస్ ఆఫీసర్‌ను నియమించిన విషయాన్ని కూడా గుర్తుచేశారు. ముఖ్యంగా జైళ్ళలో ఏర్పాటు చేసిన డీ-అడిక్షన్ కేంద్రాలను అభినందించారు. ఈ సౌక ర్యాలను అన్ని జిల్లా జైళ్ళకు విస్తరించాలని సూచించారు. అదేవిధంగా డ్రోన్లు వంటి ఆధునిక సాంకేతికతతో భద్రతను బలోపేతం చేయడం, కుటుంబ కౌన్సెలింగ్ వ్యవస్థలను మెరుగుపరచడం, అన్ని జైళ్ళలో వీడియో కాన్ఫరెన్సింగ్ సదుపాయాలను పెంచడం అవసరమని సూచించారు. “క్యూర్, ప్యూర్, అండ్ రేర్” సిద్ధాంతాలను అనుసరించి పర్యావరణానికి అనుకూలమైన, కార్బన్ న్యూట్రల్ జైలు వాతావరణాలను అభివృద్ధి చేయాల్సిన అవసరాన్ని కూడా ఆయన ప్రాముఖ్యతతో వివరించారు. తన ముగింపు ప్రసంగంలో డీజీ జైళ్ళు సౌమ్య మిశ్రా గౌరవ



ముఖ్య అతిథికి విలువైన సూచనలు, మార్గదర్శకత్వం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అన్ని అధికారులను అభినందిస్తూ, సురక్షితమైన, మానవతా దృక్పథంతో కూడిన సంస్కరణాత్మక జైలు వ్యవస్థ నిర్మాణానికి శాఖ కట్టుబడి ఉందని తెలిపారు. ఈ ముగింపు సమావేశంతో రిట్రీట్-2026 విజయవంతంగా ముగిసింది జైళ్ళను సంస్కరణ, పునరావాసం సమాజంలో పునఃప్రవేశం కేంద్రాలుగా మార్చే శాఖ లక్ష్యాన్ని ఇది మరింత బలపరిచింది. ఈ కార్యక్రమంలో జైళ్ళ శాఖకు చెందిన సీనియర్ అధికారులు ఎన్. మురళి బాబు, ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్, డా. డి. శ్రీనివాస్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్ (హైదరాబాద్ రేంజ్), మరియు ఎం. సంపత్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్ (వరంగల్ రేంజ్) పాల్గొన్నారు.

## బాధితుడి వద్దకే వెళ్లి ఎఫ్ఐఆర్ నమోదు



**విశ్వంభర, రామన్నపేట:** పోలీస్ స్టేషన్‌కు వెళ్లలేని స్థితిలో ఉన్న బాధితుడి వద్దకే వెళ్లి రెండు కేసులను నమోదు చేసిన ఘటన రామన్నపేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే, యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, దుబ్బాక దుబ్బాక గ్రామానికి చెందిన మెడ బొయిన పద్మ పెద్దకొడుకు మెడబొయిన పరుశురాములు వయస్సు(35), తన భార్య, ఇద్దరు పిల్లలతో హైదరాబాద్ నందు కార్ వాషింగ్ పని చేసుకుంటూ జీవిస్తున్నాడు. భార్య, బర్తలకు ఇంట్లో గోడవ కావడంతో ఇద్దరు తన పిల్లలతో కలిసి గత రెండు రోజుల క్రితం తన ఇంటికి దుబ్బాక గ్రమంకు వచ్చినారు. తన కొడుకు ఎవరికీ చెప్పకుండా ఇంట్లో నుండి వెళ్ళిన అతను ఈ రోజు వరకు రాకపోవడంతో ఈ విషయం రామన్నపేట ఎస్సై నాగరాజుకు తెలపడంతో వెంటనే ఏ.ఎస.ఐ సురేందర్, రైటర్ స్వామి నాయక్, లింగస్వామి తో కలిసి దుబ్బాక గ్రామంకు ఫిర్యాది ఇంటికి స్వయంగా వెళ్లి బాధితులని పరామర్శించి, ఫిర్యాదును స్వీకరించి, బాధితుడి పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, న్యాయం ఆలస్యం కాకూడదనే ఉద్దేశంతో సంఘటన స్థలంలోనే ఆన్-సైట్ ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసి, కేసును చట్టం ప్రకారం నమోదు చేసినారు. పోలీస్ స్టేషన్‌కు వెళ్లలేని పరిస్థితిలో ఉన్నా కూడా ప్రజలు నిరాశ చెందాల్సిన అవసరం లేదని, యాదాద్రి భువనగిరి జిల్లా పోలీసులు ప్రజల భద్రత కోసం ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని, అవసరమైన సందర్భాల్లో పోలీసులు స్వయంగా ప్రజల వద్దకే వెళ్లి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటారని ఎస్సై డి నాగరాజు తెలిపారు.

## ప్రైవేట్ బడి వద్దు.. ప్రభుత్వ బడి ముద్దు,, రాపెల్లికోటలో బడిబాట కార్యక్రమం

విశ్వంభర, మహాదేవపూర్: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం రాపల్లి కోట గ్రామంలో ప్రాథమిక పాఠశాల లో సర్పంచ్ కళ్ళ గట్టయ్య , ఉపాధ్యాయులు జాస్మిన్ , మమత , కార్యదర్శి ప్రసాద్ ఆధ్వర్యంలో బడి బాట కార్యక్రమం నిర్వహించారు. ఈసారి అకాడమిక్ ఇయర్ ఎక్కువ అడ్మిషన్ రావాలి , గ్రామంలో ఉన్న 1-5 విద్యార్థులు గ్రామ ప్రభుత్వం పాఠశాలలోనే చదవాలి , ఒక్క ప్రైవేట్ బస్ అనేది మన గ్రామానికి రావద్దు అని వారు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం, ప్రజా ప్రభుత్వం, మన పేదల ప్రభుత్వం , మన లాంటి పేదల బిడ్డల కోసం ప్రతి ప్రభుత్వ పాఠశాల పిల్లలకి మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉంటేనే పిల్లలు చదువులో రాణిస్తారు. అని ఆలోచన చేసి రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాలు చేయడం జరుగుతుంది. యూనిఫామ్, బెల్ట్, షూస్, ఉదయం అన్ని రకాల టిఫిన్స్, పాలు, రాగిజావ, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం స్నాక్స్, అన్ని రకాల కార్యకలాపాలతో కూడుకున్నది మన ప్రభుత్వ బడి అని అన్నారు. తల్లితండ్రులు ఆలోచన చేయండి అనవసరంగా కష్టం చేసి సంపాదించినా డబ్బులు పిల్లలను ప్రైవేట్ బడిలో చేర్పించి ఆర్థికంగా వెనకపడకండి, ప్రైవేట్ బడి లో పిల్లలు చాలా మానసిక ఒత్తిడికి గురి అవుతున్నారని అన్నారు.

